సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళ వారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శోభారాణి, ఏఈవో తిరుమలేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

దాబాగార్డెన్స్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సికల్ హబ్ ఆధ్వర్యంలో విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళలకు మూడు నెలల పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పూర్తి చేసిన వారు అర్హులని, మరిన్ని వివరాలకు 9121676360 నంబరులో సంప్రదించాలన్నారు.

ఓమ్నీ ఆస్పత్రిలో ఆధునిక శస్త్ర చికిత్సలు

మహారాణిపేట: న్యూరో నావిగేషన్, బ్రెయిన్ అండ్ స్పైన్ ఎండోస్కోపీ ద్వారా ఆధునిక పద్ధతిలో అతి చిన్న గాటు, తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్సలు చేస్తున్నట్టు ఓమ్ని ఆస్పత్రి ఎండీ డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలతో రోగి త్వరగా కోలుకుంటారన్నారు. న్యూరో నావిగేషన్, న్యూరో మానిటరింగ్, న్యూరో ఎండోస్కోపీ ద్వారా చాలా వరకు సమస్యలు నివారించవచ్చని తెలిపారు.

ఘనంగా దుర్గమాంబ పండగ



అమ్మవారి తిరువీధిలో పులి వేషధారుని విన్యాసం

అల్లిపురం: స్థానికుల ఆరాధ్య దైవం శ్రీ రాచపోలమాంబ అమ్మవారి పండగ సందర్భంగా మంగళవారం కుమ్మరవీధిలో అమ్మవారి పుట్టింటి నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహంతో తిరువీధి ఉత్సవం సతకం పట్టు వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ అవతారాలతో కూడిన మహిళల కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అమ్మవారి సతకం పట్టు దేవాలయం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అల్లిపురం మహిళలు అమ్మవారికి పుట్టింటి నుంచి పసుపు కుంకుమ, చీర, కొబ్బరిబొండాలు, పలు రకాల స్వీట్లు, అరటి పండ్ల గెలలతో కూడిన సారె సమర్పించారు.

మతిస్థిమితం లేని మహిళకు ఆశ్రయం

అల్లిపురం: ఆస్క ఫౌండేషన్ కార్యదర్శి అబ్దుల్ మనీర్ మష్రద్ ఇచ్చిన సమాచారంతో రైల్వే న్యూకాలనీ మసీదు దగ్గర హిందీ మాట్లాడుతున్న గుర్తు తెలియని మహిళ (సుమారు 60 సంవత్సరాలు)ను ఏయూటీడీ సిబ్బంది గుర్తించారు. ఆమె కోసం చుట్టుపక్కల వారిని విచారించగా ఆమె బూతులు తిడుతూ పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ అక్కడే చాలా రోజులుగా తిరుగుతుందన్నారు. ఆమెను అక్కడి నుంచి తీసుకెళ్లి టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో గల ఏయూటీడీ మహిళా షెల్టర్‌కి తరలించారు. ప్రస్తుతం శ్రద్ధా ద్వారా చికిత్స ద్వారా ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు షెల్టర్ నిర్వాహకులు తెలిపారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యుడు



విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు

మహారాణిపేట: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలు, చౌక ధరల దుకాణాలు, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్లను సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో పలు అంశాలపై ముచ్చటించారు. హాస్టళ్ల భోజనం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పేదల ఆశ.. బడుగుల శ్వాస..

- డాక్టర్ వైఎస్సార్‌కు నేతలు, అభిమానుల ఘన నివాళి
- అణగారిన బతుకుల్లో వెలుగులు నింపిన మహానేత అని గుర్తు చేసుకున్న ప్రజలు
- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి



మహానేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, జాన్‌వెస్లీ, ద్రోణంరాజు శ్రీవత్సవ్ తదితరులు

దాబాగార్డెన్స్: మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు, రొట్టెలు, స్వీట్లు పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్‌వెస్లీ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జగదాంబ జంక్షన్ వైఎస్సార్ విగ్రహం వద్ద..

జీవీఎంసీ 29వ వార్డు జగదాంబ జంక్షన్ వద్ద ఉన్న మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, పార్టీ రాష్ట్ర నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన మహానేత ఆశయాలు కొనసాగిస్తామన్నారు. వైఎస్సార్ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మహోన్నత వ్యక్తి అని, అటువంటి నేతకు వారసుడిగా జగన్ మోహన్‌రెడ్డి తండ్రి ఆశయాలు కొనసాగిస్తూ ఆయనను మించిన పథకాలు పేదలకు అందించారన్నారు. అబద్ధాలతో అందలమెక్కిన కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నేతలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేవీ సూర్యనారాయణ, పలువురు నాయకులు పూల మాలలు వేశారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు కస్తూరి వెంకట్రావు, సేవాదళ్ చైర్మన్ చెన్నా అప్పారావు, మైనార్టీ నాయకుడు హర్షద్ బాషా, న్యాయవాది రామదాస్, సత్యనారాయణ, కాకర అప్పారావు, వెంకటేష్, వెంకట్రావు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైఎస్సార్..

స్నేహజ్యోతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ సీఎంఏ జహీర్‌అహ్మద్ మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని 39వ వార్డులో పేదలకు చీరలు అందజేశారు. వైఎస్సార్ లక్షలాది మంది నిరుపేద కుటుంబాలకు ఉచితంగా వైద్యం అందించి ఆరోగ్య ప్రదాతగా నిలిచారన్నారు.

33వ వార్డులో..

వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్ ఆధ్వర్యంలో దివంగత నేత వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి గోవింద్‌రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఆదారి వెంకట మహేశ్, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు సూర్యనాయుడు, బూర్లు చిన్నా, పీవీఎస్ రెడ్డి, కృష్ణారెడ్డి, గ్రీవెన్స్ వింగ్ శ్రీనివాసరావు, సంతోష్ కుమార్, భాను, హేమ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పచ్చిరిపల్లి రాము, మాజీ కార్పొరేటర్ పచ్చిరిపల్లి లక్ష్మి ఆధ్వర్యంలో కుమ్మరవీధిలో వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు కేపీ రెడ్డి, పీవీఎస్ రెడ్డి వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

జగదాంబ: జీవీఎంసీ 35వ వార్డులో జరిగినమహానేత వైఎస్సార్ జయంతిలో వార్డు అధ్యక్షుడు అలపన కనక రెడ్డి పాల్గొని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిటీ సెక్రటరీ అబ్బిరెడ్డి ఆదివిష్ణురెడ్డి, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సువర్ణరాజు, సౌత్ పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు బీరు సూర్యనారాయణరెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు మళ్ల బుజ్జి, కర్రిరాము, గంగాధర్, బత్తురాము, రమణమ్మ, రవికుమార్, పుష్ప, నాగిరెడ్డి, పి.రమణమ్మ, వినోద్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ..

జీవీఎంసీ 39వ వార్డులో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ యాసీన్ బాబ్జి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, ఇమామ్‌బాషా, అమీద్, సలీమ్, కమాల్, సత్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి రాజశేఖర్‌రెడ్డి..

జీవీఎంసీ 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో లక్ష్మి టాకీస్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, సౌత్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మహ్మద్ యాసీన్ బాబ్జీ, పార్టీ సీనియర్ నాయకులు ముత్త నల్లబాబు, సత్య, ఇబ్రహీం, కమల్, దూడ తాతారావు, ఆది, రాజేష్ టీటీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

41వ వార్డులో..

కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వేళంగిణిరావు ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో పాత్రపిల్లి సునీల్‌కుమార్, చిన్నిరెడ్డి, విక్రాంత్, మధు, ఆనంద్, మురళి, పెంటారావు, అన్నపూర్ణ, దేవి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న జీవీఎంసీ 39వ వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ యాసీన్ బాబ్జి



పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న 35వ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి

వైఎస్సార్‌కు ఘన నివాళులు

అల్లిపురం: దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేటలో గల వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించి పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లండా రమణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి లింగం శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు దూడ అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ప్రేమ సమాజంలో పండ్లు పంచుతున్న ఎంపీ గొల్ల బాబూరావు, రవిరాజు



పేదలకు చీరలు అందజేస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్



అచ్చియ్యమ్మపేటలో పేదలకు దుప్పట్లు అందజేస్తున్న తోట పద్మావతి



41వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న సీనియర్ నాయకులు



33వ వార్డు కుమ్మరవీధిలో పచ్చిరిపల్లి లక్ష్మీరాము ఆధ్వర్యంలో మహా నేతకు నేతల నివాళులు



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న వార్డు అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ తదితరులు



మహా నేతకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజలను నట్టేట ముంచిన 'బాబు'

- బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి, జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు



బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న వాసుపల్లి గణేష్‌కుమార్



కనకరెడ్డి ఆధ్వర్యంలో బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమానికి తరలి వెళ్తున్న ప్రజలు

దాబాగార్డెన్స్: మోసాలకు పాల్పడడంలో చంద్రబాబు 40 ఏళ్ల ఘన చరిత్ర గల వ్యక్తిగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ దుయ్యబట్టారు. నమ్మిన ప్రజలను చంద్రబాబు నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజుతో కలిసి పాల్గొన్నారు. ముందుగా మహానేత జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగదాంబ జంక్షన్ దండుబజార్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమంలో కె.కె. రాజుతో పాటు కోలా గురువులు, బొల్లవరపు జాన్‌వెస్లీ, ద్రోణంరాజు శ్రీవత్సవ్, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, డాక్టర్ జహీర్ అహ్మద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ అమలు చేసేశామని అబద్ధాలు చెబుతున్న కూటమి నేతలు గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పగలరా? అని వాసుపల్లి సవాల్ విసిరారు. తల్లికి వందనం పథకం కూడా పూర్తిగా ఇవ్వలేకపోయారన్నారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని, కనీసం 60 ఏళ్ల వృద్ధులకు కూడా ఇవ్వలేకపోయారన్నారు. వలంటీర్లకు రూ.10 వేలు జీతం పెంచుతామని చెప్పి ఉన్న లక్షలాది మంది యువత ఉద్యోగాలు తీసేశారని విమర్శించారు. కూటమి పాలనలో కోల్పోయిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని వాసుపల్లి పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు మాట్లాడుతూ అక్రమ కేసులతో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తే ఎవరూ భయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు ఒక మాయల మరాఠీ అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు కోలా గురువులు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలు, జగన్‌మోహన్‌రెడ్డి ధృఢ సంకల్పంతో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సంఘ సేవకుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, రాష్ట్ర నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ సారి వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట పద్మావతి, చెన్నా జానకీరామ్, బిపిన్‌కుమార్ జైన్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు సనపల రవీంద్రభరత్, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరలి వెళ్లిన ప్రజలు..

జగదాంబ: బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమానికి 35వ అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో భారీగా జనం తరలి వెళ్లారు. జగదాంబ వద్ద జరిగే సభా ప్రాంగణం వరకు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

10న జోన్-4లో బహిరంగ వేలం పాటలు

జగదాంబ: జీవీఎంసీ జోన్-4 పరిధిలో పలు మార్కెట్లు, కల్యాణ మండపాలు, దుకాణ సముదాయాలకు 10వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు జెడ్సీ మల్లయ్యనాయుడు తెలిపారు. సూర్యాబాగ్ జోనల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు దయాస్ ట్యాంక్ వాణిజ్య సముదాయం, ఓల్డ్ బస్టాండ్ వద్ద ఫేజ్-1,2 పద్మానగర్, సూర్యాబాగ్, టీఎస్ఆర్ వాణిజ్య సముదాయాలు, కనకల దిబ్బ, రెల్లి వీధి, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయాలు, అంబేడ్కర్ కల్యాణ మండపం, రెల్లివీధి రోడ్డు సైడ్ ఫిష్ మార్కెట్, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న క్యాంటీన్‌కు వేలం వేస్తున్నామని తెలిపారు. ధరావతు రూ. 2 లక్షల 41 వేల 396గా నిర్ణయించామన్నారు. ఆసక్తి గల వారు పాల్గొనాలని తెలిపారు.

రవీంద్ర భారతి స్కూల్ ఎదుట ఆందోళన



రవీంద్ర భారతి స్కూల్ ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన

అల్లిపురం: నెలవారీ ఈఎస్ఐ పేమెంట్లు చెల్లించలేదని ద్వారకానగర్ రవీంద్ర భారతి స్కూల్‌ను అధికారులు మంగళవారం సీజ్ చేశారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేయడంతో డీఈవో కలగజేసుకోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్కూల్ యాజమాన్యం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నెలవారీ ప్రావిడెంట్ ఫండ్ (ఈఎస్ఐ) కంట్రిబ్యూషన్ 2020 నుంచి చెల్లించడంలేదు. దీంతో ఈఎస్ఐ అసిస్టెంట్ కమిషనర్ ముందుగా స్కూల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అయినా యాజమాన్యం నుంచి స్పందన లేకపోవటంతో గత గురువారం అధికారులు స్కూల్‌ను సీజ్ చేశారు. స్కూలు యాజమాన్యం మాత్రం మెయింటెనెన్స్ నిమిత్తం స్కూల్ కొద్ది రోజులు మూసివేసినట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపింది. మంగళవారం ఉదయం బాల బాలికలు, వారి తల్లిదండ్రులు స్కూలు వద్దకు వెళ్లి చూడగా స్కూల్ మెయిన్‌గేటుకు తాళం వేసి ఉంది. అది గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీశారు. అయితే అసలు విషయం తెలపకుండా త్వరలోనే తెరుస్తామనడంతో విషయాన్ని డీఈవో ప్రేమ్‌కుమార్‌కు తెలిపారు. డీఈవో పాఠశాలకు చేరుకుని ఈఎస్ఐ చెల్లించకపోతే కార్యాలయాన్ని సీజ్ చేయాలి గాని స్కూల్‌ని కాదని ఈఎస్ఐ అధికారులకు సూచించారు. దీంతో స్కూల్ యాజమాన్యం బుధవారం నుంచి స్కూల్ తెరవనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీపై హర్షం



డీఈవో నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న జర్నలిస్టులు

ఏయూక్యాంపస్: జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎన్‌పి), ఏపీయూడబ్ల్యూజే, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్), ఏపీఎంఎఫ్ వంటి పలు జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులకు సంబంధించిన ప్రతులను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ఎన్. ప్రేమ్ కుమార్ నుంచి జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు, డీఈవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎన్‌పి అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు కె. చంద్రమోహన్, జాప్ ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తన్, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. కిరణ్ కుమార్, ఎం. శ్రీహరి, కె. పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

60 బస్తాల బియ్యం స్వాధీనం

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 60 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంవీపీ సీఐ జె.మురళికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇసుకతోట కూడలిలో ఎంవీపీ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ టీమ్ వాహనాల తనిఖీలు నిర్వహించగా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని గుర్తించారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 60 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. వీటిని అక్రమంగా తరలిస్తున్న భీమిలి మండలం, గొల్లల తిమ్మాపురం ప్రాంతానికి చెందిన కోర్రై గోపాలకృష్ణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనంతోపాటు 60 బస్తాల (3 వేల కేజీలు) బియ్యం సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ భరత్‌కుమార్ రాజు, సర్కిల్ - 11 సివిల్‌సప్లైస్ ఇన్‌స్పెక్టర్ డి.జానకి పాల్గొన్నారు.